# అదృష్టానికి అడ్డుగోడ

-కల్యాణీ సోమరాజ్

"రా, రా! మోహన్! నా వాళ్ళు రాలేదు. కాబట్టి ఆ పని నీ మీద పడింది. అసలు వసజను కూర్చోబెట్టి బుట్టలో తీసుకెళ్ళాలి. ఇదేమో ససేమిరా అంటూంది. పోనీ, నువ్వు బుట్టపట్టుకొని పక్కన వెళ్ళు" అంది అత్తయ్య.

"ఏమిటీ, బుట్ట పుచ్చుకొని పక్కన వెళ్ళాలా? ఇంకా నయం, వనజా బుట్టలోనే కూర్చో. నా సంగతి చూద్దువుగాని" అంటూ షర్ట్ స్లీవ్సుని ముంజేతి వరకు మడిచాను.

"ఛీ ఛీ, బావా! నీకన్నీ ఆటలు. నేనేమీ కూర్చోను. నువ్వు రాకపోతే మానేయి." సిగ్గుతో ఆమె మొహం మరింత ఎర్రబడింది.

చివరికి వనజ పక్కన బుట్ట పుచ్చుకొని నడవక తప్పలేదు.

"ఏమమ్మా! ఊరంతా మొట్టగలవు గానీ, ఈ కొత్త దూరానికి తోడు కావలసి వచ్చిందా?" అన్నాను చిన్నగా.

లేదు. నేనే కాదన్నాను. నేను వైద్యం చదువుతూండి కూడా అంత క్లోజ మేరేజి చేసుకోవటం అసందర్భం అనిపించింది. అమ్మ, నాన్న బలవంత పెట్టలేదు. ఆ విషయం అంతటితో ఆగిపోయింది.

"మిమ్మల్ని మీ అత్తయ్యగారు పిలుస్తున్నారు." చిన్నగా చెబుతున్న ఆ కంఠం ఎవరిదా అని తల తిప్పి చూశాను. పద్దెనిమిది లోపు వయసు ఉండవచ్చు. కట్టుకున్న పొడా వాయిల్ చీర, మెళ్ళో వేసుకున్న చౌకరకం పూసల దండ బీదరికాన్ని చూపిస్తున్నాయి.

"నన్నా?" అన్నాను.

"అవును" అంటూ మెల్లగా ముందుకు నడిచింది.

నేను లోపలికి వెళ్ళేసరికి వనజ పెళ్ళి కూతురి డ్రెస్‌లో చేతిలో కొబ్బరి బొండాం పుచ్చుకొని పెళ్ళిపీటలమీదకి తరలి వెళ్ళబోతున్నది.

"పెద్ద కష్టపడిపోతున్నావులే!" అంటూ బొండాం అందుకొని పందిట్లోకి అడుగుపెట్టింది.

నేను కొంత సమయం చూసి నా కుర్చీ ఎవరో ఆక్రమించుకున్నారు. నేనేది లేక మంటపం దగ్గరగా ఒక గుంజ కానుకొని నిలబడ్డాను. ఇందాక నన్ను లోపలికి రమ్మని కబురు చెప్పిన యువతి అందరికీ పసుపు, కుంకా అందిస్తూంది. ఆమె పొడవైన జడ వంగి, లేత తమలపాకుల్లా ఉన్న కొడుతున్న పాదాలు ఇటూ, అటూ పూగుతూంది. కోటేరిన ముక్కు, నవ్వుతున్నట్లున్న అందమైన కళ్ళు. ఆమె నవ్వని మేనికి అన్నీ తగ్గినట్లు నుదుటి కుంకుమం.

ఇంతలో అత్తయ్య 'శిమ్మీ! శిమ్మీ' అని పిలవటంతో చేతిలో ఉన్న కుంకుమ భరిణను ఎవరికో అందించి మంటపం దగ్గరకు వచ్చింది.

పేరు శిమ్మీ. మనిషికి తగిన పేరు. అత్తయ్య చిన్నగా శిమ్మీతో ఏదో చెప్పింది. ఆమె వెంటనే అందర్నీ మెల్లగా తప్పించుకుంటూ మెరుపుతీగలా లోపలికి దూసుకుపోయింది. పది నిమిషాలలో ఒక పెద్ద ట్రేలో మధుపర్కాలు అమర్చుకొని వచ్చి అత్తయ్య చేతి కందించింది. ఇంత చమత్కారంగా అన్నీ పనుల్లో [illegible] నా వైపు బంధువులేమో అనిపించింది. అత్తయ్యకి నాకు తెలిసినంతవరకూ మా కుటుంబం, పెదనాన్నగారి కుటుంబం తప్పించి దగ్గర వాళ్ళెవరూ లేరే అనుకున్నాను.

ఆ రాత్రి వరకు పెళ్ళివారికి, ఊళ్ళో తెలిసిన వాళ్ళకు భోజనాలు ఏర్పాటు చేశారు డాబామీద. దాని సంగతి దగ్గర ఉండి చూడమని నాకు చెప్పింది అత్తయ్య. నేను తీరుబడి చేసుకొని వెళ్ళేసరికి కుర్చీలు, బల్లలు వేసేయటం అంటు పోయింది. శిమ్మీ, నాతో కొంతమంది అమ్మాయిలు చిన్నక్కా మీ, గ్లాసులు పెడుతున్నారు. ప్రొద్దుటి నుంచి అందరి నోట్లో 'శిమ్మీ!' క్షణం విశ్రాంతి తీసుకోకుండా, బొంగరంలా తిరుగుతూ అన్ని పనులూ తానే అంటూ కల్పించుకుని చేస్తున్న ఆ పిల్లని చూస్తుంటే ముచ్చట అనుభవజ్ఞురాలిలా ఉందనిపించింది. ఇంత పని చేసినా, మొహంలో అలసటగాని, చిరాకుగాని కనిపించలేదు. అదే చిరునవ్వు.

"నాకు ఏదైనా పని చెప్పండి!" అన్నాను మొహమాటంగా.

"ఫరవాలేదండి. మేము చేసేస్తాము. కాని అంతే తర్వాత రండి" అంటూ అమ్మాయిలంతా ముక్తకంఠంతో నన్ను ఏ పనిలోకి రానివ్వకుండా చేశారు మొత్తానికి.

రిసెప్షన్ అయి మేమంతా భోజనాలు చేసేసరికి గడియారం పన్నెండు చూపింది. ఎక్కడో ఒకచోట ఇంత మేము వాల్చకపోతే లాభం లేదు అని అనుకుంటూ తలగడ తీసుకొని బయలుదేరాను. ఇంతలో అత్తయ్య వచ్చి, "మోహన్! పడుకోబోతున్నావా? నిన్న ఇబ్బంది పెట్టక తప్పటం లేదు. కాస్త శిమ్మీని ఇంటివరకు వెళ్ళి దిగబెట్టి రాగలవా? పాపం, ఒక్కతే వెళ్ళటానికి భయపడతూంది!" అంది.

"పోనీ, ఈ రాత్రికి ఇక్కడే పడుకోమను."

"చెప్పాను— వాళ్ళ నాన్న తిడుతుందని దాని భయం. శిమ్మీ!" అంటూ పిలిచింది.

హైటకోంగు జడలు చుట్టూ చుట్టుకొని బయటికి వచ్చింది.

"పదండి" అంటూ అతిమూస్తు బయలు దేరదీశాను.

రెండు సందులు దాటి వెళ్ళాలి అని ముందరే శిమ్మీ చెప్పటంతో నేను ముందర గబ గబ అడుగులు వేశాను. మధ్యలో కొంచెం ఆగి వెనక్కి తిరిగి చూస్తే శిమ్మీ ఆయాసపడుతూ ఇంచుమించు పరుగులాంటి నడకతో నన్ను చేరుకోవాలని ప్రయత్నిస్తూంది. అప్పటికిగాని నేను ఎంత త్వరగా నడుస్తున్నదీ అర్థం కాలేదు.

"సారీ! నేను చాలా స్పీడ్‌గా నడిచానులా ఉంది."

"ఫరవాలేదు లెండి!" అంది నవ్వుతూనే.

"వనజ మీకు ఫ్రెండా!" అన్నాను, ఆ ఇంటితో ఆమెకుగల సంబంధం తెలుసుకుందామని.

"కాదు."

"అత్తయ్య వాళ్ళతో బంధుత్వం ఉందా?"

"లేదు."

ఆ తరవాత ఇంకేం అడగా [illegible] విషయం రాబట్టగలంలే అని ఊరుకున్నాను.

"మీరు చాలా ట్రబుల్ ఇచ్చాను. నాన్నగారు రమ్మన్నారు. ఎందుకో రాలేదు" అంది చిన్నగా.

"మీరు ఈ రాత్రి అక్కడే ఉండవలసింది. ఇంటికి వెళ్ళి మాత్రం ఏం చేస్తారు? పడుకోవటమేగా!"


". . ." ఆమె ఏమీ మాట్లాడలేదు. ఆమె మొహం నిరాసక్తంగా అయినట్లు ఆ స్ట్రీట్ లైట్ల కాంతిలో నేను గమనించాను.

"నాన్నగారు ఏం చేస్తుంటారు?"

అమెరికాలోని వర్జిన్ ద్వీపంలో సెయింట్ క్రోయిక్స్‌లోని ఫ్రెడరిక్ స్టెడ్ స్టేడియంలో 1974 ఆగస్టు 26 వ తేదీ రాత్రి ఎనిమిది గంటలకు ఆట జోరుగా సాగుతూంది. స్టేడియంలో లైట్లు ప్రకాశవంతంగా వెలుగుతున్నాయి. ఇంతలో అనేక తాబేలు పిల్లలు అక్కడికి చేరు కోవటంతో అంతా ఆశ్చర్య చకితులయారు. ఇవి 34 మీటర్లు వెడల్పున్న వృక్షకోటి మొలిచిన సముద్రపు బీచ్ దాటి, దానికి ఆనుకొని ఉన్న 23 మీటర్ల వెడల్పున్న రోడ్డును దాటి స్టేడియం లోకి ప్రవేశించాయి. తొమ్మిది తాబేలు పిల్లలు సముద్రంలోంచి ...కు రాగా, వాటిలో పద్నాలుగు రోడ్డుమీద నడిచే వాహనాల కింద పడి మరణించాయి. మిగిలినవి మాత్రం స్టేడియం చేరాయని ఫ్రెడరిక్ స్టెడ్‌లో ఫిష్ అండ్ వైల్డ్ లైఫ్ బ్యూరోకు చెందిన రిచర్డ్ ఫిలి బాసియున్ తెలియజేశారు.

తాబేళ్ళు మూడు రకాలుగా విభజింపబడ్డాయి. అవి జలాంతర్గామి తాబేళ్ళు, నేల తాబేళ్ళు, నీటి తాబేళ్ళు. జలాంతర్గామి తాబేళ్ళమీద, వాటి ప్రవర్తనమీద ఎక్కువగా ప్రయోగాలు జరిగాయి.

తాబేలు తిన్నగా నీటిలోకి ఎలా వెళ్ళగలుగుతూంది అన్న దానిపై శాస్త్రజ్ఞులు అనేక ప్రయోగాలు చేశారు. చూడటంద్వారా తాబేళ్ళు నీటి ఉనికిని పసిగట్టగలవని తేల్చి చెప్పారు. జలాంతర్గామి తాబేలు కళ్ళకు గుడ్డలు కట్టి, ఒడ్డున వదలినందున అవి నీటి ఉనికిని ఎంతమాత్రం పసిగట్టలేకపోయినట్లు నిర్ధారించారు. మరి కొందరు శాస్త్రజ్ఞులు నీటిపైనుండే ఆకాశం రంగునుబట్టి అవి తమ గమనాన్ని మార్చుకుంటాయని తేల్చారు. సూర్యకాంతిగల పగటి సమయంలో తాబేలు పిల్లను తెచ్చి ఒడ్డున నీటికి దూరంగా వదలివేస్తే, అది నీటి ఉనికిని గమనించటంలో విఫలం చెందింది. ఇందుకు కారణం—తాబేళ్ళు రాత్రులందు మాత్రమే నీటిపైనున్న ఆకాశాన్ని గుర్తించగలవని ప్రయోగాల్లో తేలింది. ఇందువల్లే ఫ్రెడరిక్ స్టెడ్‌లో లైట్లు వెలిగించి ఉన్న స్టేడియంవైపు తాబేళ్ళు రాసాగాయి. ఫ్లాష్‌లైట్లు, ఎలక్ట్రిక్ లైట్లు వంటి కృత్రిమమైన వాటివల్ల జనించే కాంతిని చూసి తాబేళ్ళు ఒక సందర్భంలో ఎలాంటి ప్రవర్తనకు లోను కాలేదు. స్వభావసిద్ధమైన కాంతిని, కృత్రిమమైన




కాంతిని అవి తేలిగ్గా పసికట్టగలవని శాస్త్రజ్ఞులు నిర్ధారించారు.

తాబేళ్ళకు భూమ్యాకర్షణ శక్తి అధికంగా ఉన్నట్లు కూడా శాస్త్రజ్ఞుల పరిశోధనలో వెల్లడైంది. ఈ విషయంపై మ్యాజెర్సీకి చెందిన జె. టర్నర్ అనేక పరిశోధనలు సాగించారు. ఇసుక ప్రాంతాలలో తాబేళ్ళను వదలితే, భూమి ప్రభావం వాటిపై ఎంతమాత్రం ఉండదని వెల్లడయింది. అయితే వాటిని ఎత్తుగా ఉన్న ఇసుక దిబ్బలమీద ఉంచితే, అవి కిందకు దిగి వచ్చాయి. లాస్‌ఏంజెల్స్‌కు చెందిన ఎమ్. సి. కాడ్‌వెల్, డి. కె. కాడ్‌వెల్‌లు తాబేళ్ళు ఎత్తుకు సైతం ఎక్కగలుగుతాయని ఋజువు పర్చారు. ఎంతో శ్రమపడి మాత్రమే అవి అలా ఎక్కగలుగుతాయని వారు నిరూపించారు. సముద్రపు అలల శబ్దం విని తాబేళ్ళు తమ గమనాన్ని మార్చుకుంటాయని నిర్ధారించారు. ఆ విధంగా కూడా ఇవి నీటిని చేరగలవని తేల్చి చెప్పారు.

వేడినీళ్ళలోను, చల్లని నీళ్ళలోను ఉండగలిగే ఈ జలాంతర్గామి తాబేళ్ళు ఉష్ణోగ్రతగల ప్రాంతాలలో సైతం ఉండగలవు. జలాంతర్గామి తాబేళ్ళలో నీలం తాబేళ్ళు, హాక్స్‌బిల్ తాబేళ్ళు, లాగర్ హెడ్ తాబేళ్ళు, రిడ్లీ తాబేళ్ళు, లెదర్ బాక్ తాబేళ్ళు అని అనేక రకా లున్నాయి. ఇవి చీకటిపడిన తర్వాత ఒడ్డుకు వచ్చి ఒక గంటలో తమ గుడ్లను పెడతాయి. అలా ఒకోసారి వంద గుడ్లను పెడుతుంది. పదిహేను రోజుల విరామంలో నాలుగు దఫాలుగా గుడ్లను పెడుతుంది. గుడ్లను పిల్లలుగా పొదగటానికి ఆరు వారాలనుంచి పదమూడు వారాలవరకు సమయం పడుతుంది. రాత్రివేళలందు మాత్రమే గుడ్లమీద కూర్చొని పిల్లలుగా పొదుగుతుంది. పగటివేళల్లో ఎండకు భయపడినందువల్లే అవి రాత్రులందు మాత్రమే పిల్లలను పొదుగుతాయి. జలాంతర్గామి తాబేలు పిల్లలు తమ గూడు వదలగానే మొదట చిన్న చిన్న వృత్తాలుగా తిరిగి, ఆ వెనుక నీటిలోకి వెళ్ళిపోతాయి. వాటిని తెచ్చి ఒడ్డున వదిలినా, అవి వృత్తాకారంలోనే కదులుతాయి.

— అటూరి శరత్‌బాబు

"లారీ డ్రైవర్."

"మీా రేం చదువుకోవటం లేదా?"

"నైన్త్ వరకు చదివి మానేశాను."

"ఏం ?"

"ఇంట్లో సాగక."

ఉండి ఉండి కుక్కలు అరుస్తున్నాయి. దూరాన ఎక్కడో అరిచినా, ఆ శబ్దం విన్నప్పుడల్లా సౌమ్య నా దగ్గరగా నడుస్తూంది. భయపడుతూంది కాబోలు అనుకున్నాను.

"దయ్యా లున్నాయని నమ్ముతారా?" అన్నాను, వరదాకి.

"అబ్బ! ఆ విషయాలు ఇప్పుడు మాట్లాడకండి."

"అంత భయం అయితే ఎలాగండి?"

"ఆగండి. ఇదే మా ఇల్లు" అంటూ పక్కకు వెళ్ళిపోయింది. తలుపు తీసేవరకు ఉండి వెనక్కి తిరిగాను.

*       *       *       *

ఆ రోజు ఉదయమే కాఫీ, టిఫిన్ పూర్తి చేసుకొని, అప్పగింతలు ముగించుకొని మగపెళ్ళి వారంతా వెళ్ళిపోయారు. చాలామంది బంధువు లంతా రాత్రే వెళ్ళిపోయారు. నేను కూడా ఆ సాయంకాలం గోదావరికి పోదాం అని నిశ్చయించు కున్నాను. ఆ విషయమే అత్తయ్యతోను, మామయ్యతోను చెప్పాను. ఇద్దరూ ఒక్కగా నొక్క కూతుర్ని పరులకు ధారపోసిన బాధలో గంభీరంగా ఉన్నారు. అత్తయ్య మాటి మాటికీ ముక్కు చీదుతూ, పనికి కబుర్లు చెబుతూ గుండె గట్టిపరుచుకోవాలని చూస్తూంది.

"రేపు సాయంకాలం వెళ్ళొచ్చులేరా! ఇప్పుడే వెళ్ళకపోతేనేం?" అంటూ జాలిగా అర్థించింది. మామయ్య ఆ మాటకే వత్తాసు ఇచ్చాడు. మొత్తానికి నా ప్రయాణం ఆ రోజుకి ఆగిపోయింది.

పెళ్ళి హడావిడి లేకపోవడంతో అందరికీ కాళ్ళ నొప్పులు, ఒళ్ళు నొప్పులు బయట పడాయి. ఎక్కడి వాళ్ళు అక్కడ 'చాపకట్టల్లా' జారగిల బడ్డారు. 'నే నలా తిరిగి వస్తాను' అని చెప్పి, బయట పడ్డాను. అలాగే స్టేషన్‌కి వెళ్ళి మరునాటికి టిక్కెట్టు బుక్ చేసుకుని, మిట్ట మధ్యాహ్నం ఇంటికి చేరాను. అందరూ ఎవరి దోవను వాళ్ళు నిద్రలో పడ్డారు. సౌమ్య నన్ను చూసిందిలా ఉంది— గబ గబ పీట వాల్చి వడ్డన చేసింది.

"మీారుకూడా వెళ్ళి రెస్టు తీసుకోవలసింది."

"ఇది నాకు శ్రమేమీా కాదు."

"రాజమండ్రి ఎలా ఉంటుందా అని చూసి వచ్చాను."

"నచ్చిందా?"

"లేదు. ఇరుకు సందులు, తిరు తెన్ను లేని ఇళ్ళు. మ్యునిసిపాలిటీ బొత్తిగా పని చేయులేదులా ఉంది."

సౌమ్య చాలా మితభాషిణి ఏమో, నే నేం మాట్లాడినా చాలా తక్కువ సమాధానం ఇస్తుంది.

సాయంకాలం నేను నిద్ర లేచేసరికి సౌమ్య ఆ ఇంటి తీరుని మార్చివేసింది. అంతకు ముందు గుట్టలు గుట్టలుగా ఉన్న బట్టలు అందముగా మడత

పెట్టబడి అలమార్లలో దాక్కున్నాయి. చెల్లా చెదురుగా ఉన్న గంపలు, సామాన్లు ఏ మూలమూలలకి జారుకున్నాయో జాడ తెలియదు. సౌమ్య చేతిలో మంత్రదండం ఉందేమో! మొహం కడుక్కుని వచ్చేసరికి అత్తయ్య వేడి వేడి కాఫీ అందించింది. అది అందుకుని పంచలోకి వచ్చాను. సౌమ్య కొత్త సంపెంగలు మాల కడుతూంది.

"ఈ పూళ్ళు ఏం నచ్చకపోయినా, ఒక్కటి మాత్రం నచ్చింది" అన్నాను సౌమ్యని ఉద్దేశిస్తూ.

"ఈ పూలేనా?" అంది నా వంక చూస్తూ.

"అవును, పూలే." మనసులో సౌమ్య మెదులుతూంది.

"అంతగా నచ్చితే మీరు వెళ్ళేటప్పుడు తీసుకుని వెళ్ళండి."

"ఇప్పుడేనా. . ."

"వీటి కోసం మళ్ళీ వస్తారా?"

"తప్పేముంది నచ్చిన వాటికోసం ఆ మాత్రం కష్టపడితే?"

"మీరు కష్టపడి వచ్చినా, ఆ సీజన్ కాకపోతే దొరకవు."

"సౌమ్యా!" అంటూ లోపలి నుంచి అత్తయ్య పిలవటంతో అల్లుతున్న మాలను అలాగే వదిలేసి లోపలికి వెళ్ళింది. సౌమ్య అమాయకంగా నాకు జవాబు చెప్పిందేమో కాని, నిజంగా అలా జరిగితే సౌమ్య ఆనందిస్తుందా! ఎగిరి గంతు వేస్తుందేమో! వాళ్ళ తల్లి తండ్రులుకూడా బహుశా ఆనందంగా ఒప్పుకుంటారేమో? కాని, ఇది జరిగే పనా! సౌమ్యకి అన్నీ ఉన్నాయి, చదువు, ఐశ్వర్యం తప్పించి. అవి నన్ను పెళ్ళి చేసుకున్నాక లభిస్తాయి. నా ఆలోచనలు సౌమ్య చుట్టూ అల్లుకున్నాయి ఆ రోజంతా!

మరునాడు సౌమ్య కనిపించలేదు ఇంట్లో!

అత్తయ్యే కాఫీలు దగ్గర కూర్చుని అందరికీ అందిస్తూంది.

"ఏం అత్తయ్యా, సౌమ్య రాలేదా?"

"లేదురా. నిన్ననే డబ్బు ఇచ్చి పంపేముగా? ఇంక రాదు."

"డబ్బా! డబ్బు ఏమిటి?"


"మనింట్లో రెండు, మూడు రోజుల నుంచి పని చేయదూ? అందుకని, పాపం! కష్టం అంతా దీనిది, అనుభవం దాని పిన్నిది."

అత్తయ్య చెబుతున్న ఒక్కొక్క విషయం నాలో కుతూహలాన్ని రేపింది.

"పాపం! సౌమ్య చాలా మంచిదిలా ఉంది. నాకు బాగా హెల్ప్ చేసింది" అన్నాను. సంభాషణ అంతటితో ఆగిపోతే నాకు సౌమ్య గురించి తెలుసుకునే అవకాశం మరి కలగదు.

"మనకే ఏమిటిలే, ఈ పేటలో ఎవరికి అవసరం వచ్చినా సౌమ్య వచ్చి ఆదుకుంటూ ఉంటుంది. దానికి అందరం ఋణమో, పణమో ఇస్తామనుకో!"

"బాగానే ఉంది. అంతకంటే ఎవరైనా ఆ అమ్మాయికి కాస్త చదువు చెప్పించి, ఉద్యోగం ఇప్పిస్తే మీ పేరు చెప్పుకుని ఆ అమ్మాయి హాయిగా బతుకుతుందిగా?" అన్నాను. ఎందుకో సౌమ్య లాంటి అమ్మాయి ఇలా ఇల్లిల్లూ తిరుగుతూ, పని చేసుకుంటూ జీవించటం వినటానికే బాధగా ఉంది.



"పాపం! దాని సవతి తల్లి పెద్ద రాక్షసి. తల్లి చిన్నప్పుడే పోయింది. తండ్రి ఉన్నా లేని వాళ్ళలో జాతే. సంపాదనలో సగం తాగుడుకే సరిపోతుంది. దానికి తోడు గంపెడు సంసారం. సౌమ్యే రెక్కల కష్టం మీద ఆ కుటుంబాన్ని ఆదుకుంటూ ఉంటుంది. ఇక చదువు ఎలా సాగుతుందిరా? దాని ఖర్మ అంతే!"


సౌమ్య గురించి ఇంక వినాలని లేదు. ఒక అందమైన పూవు ముళ్ళ పొదల్లో చూసినా, మనసు బాధ పడదు. కాని, అందమైన ఒక అమ్మాయి వెనక ఇంత భయంకరమైన గాథ ఉంటుందంటే మనసు ఆర్ద్రమైంది. ఆమె చిరునవ్వు వెనకాల అంత విషాదం ఉందని ఊహించలేదు. అమాయకంగా, స్వచ్ఛంగా కనిపించే ఆమె ఒక సంసారాన్ని ఆదుకోవటం కోసం నిరంతరం శ్రమించటం చూస్తే అంతకు ముందు ఆమె అంటే కలిగిన ఆకర్షణ, గౌరవం మరింత పెరిగాయి. ఏమైనా సరే, సౌమ్యని నేను పెళ్ళి చేసుకోగలిగితే చాలు. దీనికి అత్తయ్యని సహాయం చేయమని అడుగుదామనిపించినా, 'వనజని కాదని ఏం విశేషముందని ఆ పేద ఇంటి పిల్లని పెళ్ళి చేసుకుంటున్నావ్?' అని అత్తయ్య నిలదీస్తే సమాధానం చెప్పగలనేమో కాని, సమాధాన పరచలేను.

ప్రయాణానికి ఇంకా రెండు గంటల వ్యవధి ఉంది. సౌమ్య విషయం అంతటితో అసంపూర్తిగా వదలాలని లేదు. నా మాట అమ్మా, నాన్నా కాదనరని విశ్వాసం ఉంది. ఇక సౌమ్య తల్లి తండ్రులు ఆనందంగా ఒప్పుకోవచ్చు. వివాహం ఇప్పుడే చేసుకోవాలని నేనేమీ కోరుకోవటం లేదు. సౌమ్యతో జరిగితే చాలు. ఆమె కోసం జీవితాంతమైనా వేచి ఉండగలను.

సౌమ్య ఇల్లు ఆ రోజు పిక్నిక్లో చూసినా ఇంకా గుర్తు ఉంది. అత్తయ్యతో ఏమీ చెప్పకుండానే పెట్టె తీసుకుని బయలుదేరాను. ఇల్లు తేలికగానే గుర్తు పట్టాను. పడిపోవటానికి సిద్ధంగా ఉన్న ఒక పూరిపాక. ముందర చూరు వంగిపోయి తలకు తాకుతూంది. వీధి తలుపు తీసే ఉంది. వాకిట్లో కుక్కి మంచంలో కూర్చుని చుట్ట కాలుస్తున్నాడు— సౌమ్య తండ్రి కాబోలు. నన్ను చూస్తూనే ఆశ్చర్యం వెలిబుచ్చాడు.

'నమస్కారం' అంటూ నన్ను నేను పరిచయం చేసుకున్నాను. అంతకుముందు అలాంటి గౌరవం ఎవరి నుంచీ స్వీకరించినట్లు లేదు. వెలవెల బోతూ నా వంక చూసి, చటుక్కున మంచం దిగి నిలుచున్నాడు.

"ఏమిటి, బాబూ, మీరు?"



"సౌమ్య. . ."

"సౌమ్య కోసం వచ్చారా? అయితే సెలవిస్తూ ఉండండి. ఏదైనా కొత్త పని తగిలిందా?"

"అబ్బే! ఆదేం కాదండి. మీ తోనే మాట్లాడాలని వచ్చాను. నేను హైదరాబాద్‌లో ఎమ్. బి. బి. ఎస్. చదువుతున్నాను. వచ్చే సంవత్సరంతో నా చదువైపోతుంది. మీరు అనుమతిస్తే సౌమ్యని నేను పెళ్ళి చేసుకుందా మనుకుంటున్నాను."

సౌమ్య తండ్రి ఒక్క నిమిషం ఉక్కిరి బిక్కిరి అయ్యాడు. అర్థం కానట్లు నా వంక చూశాడు. చేతిలో చుట్ట విసిరి దూరంగా పారేసి, "కూర్చోండి. సౌమ్య గురించి అంతా తెలిసే వచ్చారా! సౌమ్యకి నేను ఇచ్చింది పేదరికమే, బాబూ. అంతకంటే దాని భవిష్యత్తు కోసం ఒక్కటి చేయలేకపోయాను. 'దాచుకుంటాను, నాన్నా' అని బిడ్డ నోరు తెరిచి అడిగినా పట్టాల్లాగా దాన్ని ఈ చాకిరీకి కట్టేశాను. తల్లి లేని దురదృష్టవంతురాలికి సవతితల్లిని అంటగట్టి దాని బతుకు మరింత బరువు చేశాను. ఎప్పుడైనా దాని భవిష్యత్తు తలుచుకుంటే భయమే కలుగుతుంది. ఇన్నాళ్ళకు నా తల్లి చేసుకున్న పుణ్యం ఫలించింది. మీ లాటి దేవుడు తనంతట తాను చేసుకుంటానని వచ్చారు. ఇక నా సౌమ్య గురించి నా భయం లేదు, బాబూ. నిశ్చింతగా చచ్చిపోగలను. నిజంగానే అంటున్నారా? మళ్ళీ ఇంకోసారి చెప్పండి" అన్నాడు. ఆ ముసలాయన కళ్ళు మాటిమాటికీ నీళ్ళతో నిండుతున్నాయి.

"ఇదిగో, ఒకసారి ఇలా రండి" అంటూ లోపలినుంచి ఒక స్త్రీ కంఠం పిలిచింది. కర్కశత్వాన్ని బట్టి సౌమ్య పిన్ని కాబోలు అనుకున్నాను.

పైన కండువాతో కళ్ళు తుడుచుకుంటూ లోపలికి వెళ్ళాడు సౌమ్య తండ్రి.

పది నిమిషాల ఇద్దరూ ఏదో వాదించుకుంటు న్నట్లుగా అస్పష్టంగా మాటలు వినిపించాయి.

"పిచ్చోడు. అలా మీరు చేస్తే ఈ ఇంటికి విష్యం టిండి, అందులో అందరం కలిసి చస్తాం. అమ్మా పెట్టా పెట్టదు, అడుక్కో తినా నివ్వదు అన్నట్లు మీరు మమ్మల్ని పోషించేది ఎలాగూ లేదు. అది సంపాదించి పోస్తుంటే అలా కాసిని గంజి నీళ్ళు తాగుతున్నాం. ఇప్పుడిక దాని పెళ్ళి చేసి పంపిస్తే నేను, నా పిల్లలు ఏమవ్వాలి?" ఆమె గొంతు శ్రుతి పెద్దదైంది.

"దాని బతుకు పాడు చేయద్దే, ఇకనైనా. ఇక నేను తాగను. జీతం మొత్తం తెచ్చి నీ చేతుల్లో పోస్తాను."

"ఆ—తాగుబోతువాడి మాటలు నమ్మినట్లే! ఎన్ని వందలసార్లు చెప్పలేదు ఈ మాట?" ఈసడించి పారేస్తూంది.

"బంగారంలాంటి సంబంధమే. మనం వెయ్యి జన్మలెత్తినా అలాటి సంబంధం తీసుకురాగలమా? అది నీ కూతురు రమకొస్తే."

"నువ్వు పోవయ్యా ముందర లోపలికి. ఆ సంగతేదో నేను చెబుతాను" అంటూ ధన ధన నడుచుకుంటూ వాకిట్లోకి వచ్చింది.

"ఏం బాబూ, మేమైనా హాయిగా బతుకు తున్నామనా వచ్చావ్? నీ మాటు, బూటు చూసి మేము నీవెంట పడతామనుకున్నావా! ఇలా పెళ్ళి పేరు చెప్పి దాన్ని తీసుకెళ్ళి ఏ లాడ్జిలకో అమ్మటానికా? వెళ్ళు, వెళ్ళు. నీ ముష్టి సంబంధం మా కక్కర్లేదులే."

అంతవరకూ నా జీవితంలో ఎవ్వరూ అలా పరుషంగా తిట్టి ఎరగరు. మొదటిసారి అలాంటి అపరిచిత వ్యక్తి చేత మాటల్లు తినటంవల్లనేమో చేష్టలుడిగి నిలుచుండిపోయాను.

"ప్లీజ్ ! మోహన్‌బాబూ! మీరు ఇక్కడి నుంచి వెళ్ళిపోండి. మంచి మనుషులు ఉండే చోటు కా దిది."

సౌమ్య కుడిగాలిలా ఎప్పుడు వచ్చిందో గమనించలేదు.

"సౌమ్యా !" అన్నాను, ఏదో అనాలనే నా చెప్పాలని. కాని, ఆ అవకాశం కూడా నా కివ్వలేదు. సౌమ్య పిన్ని. కర్రుకున లోపలికి సౌమ్యని లాగుకొని తలుపు వేసుకొంది.

* * *

ఆ తరవాత మా అత్తయ్యావాళ్ళకి శ్రీకాకుళం ట్రాన్స్‌ఫర్ కావటంచేత, సౌమ్య గురించిన విషయాలేమీ నాకు తెలియలేదు. నాకు ఎమ్. డి. లో సీటు వచ్చాక వైజాగ్ వెళుతూ బ్రేక్ ఆఫ్ జర్నీ చేయించుకొని రాజమండ్రిలో దిగాను. సౌమ్య వాళ్ళిల్లు ఉన్న స్థలంలో ఎవరో అందమైన డాబా కట్టుకున్నారు. ఏడాది క్రితం సౌమ్య తండ్రి చనిపోయినట్లు, ఆ ఇల్లు అమ్ముకొని అందరూ ఎక్కడికో వెళ్ళిపోయినట్లు మాత్రం చెప్పారు పక్కనున్నవాళ్ళు. బరువెక్కిన గుండెతో తిరుగు ముఖం పట్టాను.

ఈనాటికీ సౌమ్య నా మనోమందిరంలో విరి నవ్వులు చిందిస్తూ తిష్ఠ వేసుకొనే ఉంది. ఆమె జ్ఞాపకాలు మంచిగంధపు సువాసన అంత సొంపుగా, పున్నాగపూలంత మృదువుగా మనసును ఆనందంలో ముంచుతాయి. ఎప్పుడైనా సౌమ్య జీవితంలో తారసపడితే 'నీకోసం ఇలాగే ఉన్నాను, సౌమ్యా !' అని చెప్పాలనిపిస్తుంది. సౌమ్యతో నా పరిచయం ఎంత స్వల్పం! అయినా, ఆమె పట్ల ఎంత గాఢమైన ప్రేమ !

పేషెంట్స్ ఒక్కొక్కరే వస్తున్నారు. అన్య మనస్కంగా అందరికీ మందులు వ్రాసి ఇస్తున్నాను. ఇంతలో ఆ యువతి ఒక ముసలి ఆయనను తీసుకువచ్చి నా ముందు కూర్చోబెట్టి, అతని పక్కనే నిలబడింది. ఆమెను అప్రయత్నంగా చూశాను. సందేహం లేదు. అనాటి లావణ్యం, కాంతి లోపించినా, సౌమ్యే! ఆమె కూడా నావంక చూడటానికి భయపడుతున్నట్లు తల వాల్చుకొని, కొంగు చుట్టూ కప్పుకొని, పక్కగా పోరుగా నిలబడింది. అతణ్ణి పరీక్షించి, మందులు వ్రాసి పంపేను. అతనితో కూడా సౌమ్య వెళ్ళిపోతూంది.

"సౌమ్యా !" అన్నాను అదుర్దాగా.

ఒక చేతిలో ప్రిస్క్రిప్షన్ పట్టుకొని ఉంది. ఆగిపోయింది.

"అందరిలాగే నన్నుకూడా ఈనాడు కనిపించావు. ఒక చిన్న మాట. కూడా మాట్లాడకుండానే వెళ్ళి పోతున్నావా, సౌమ్యా !"

బాధని అణుచుకోలేక వెక్కి వెక్కి ఏడ్చింది ఆమె.

"నువ్వు కూడా మీ పిన్నిలాగా నన్నొక మోసగాడి ననుకున్నావా? చెప్పు!"

"లేదండి. నేనే దురదృష్టవంతురాలిని. అదృష్టం నన్ను వరించి వచ్చినా కాలదన్నుకున్నాను. ఇంక ఈ సౌమ్యలో ఏమున్నాయి? ఇదొక జీవచ్ఛవం."

"అలా అనకు, సౌమ్యా. అదృష్టవశాత్తూ మళ్ళీ మనం కలుసుకున్నాం. ఈ నాటికీ నా దానివే !" ఆవేశంగా అన్నాను.

తల అడ్డంగా ఊపుతూ, "లేదు, లేదు. ఇప్పుడు వచ్చిన ఆయనే నా భర్త. మా పిన్నికి అరవైదు వేలిచ్చి కొనుక్కున్నారు నన్ను" అంటూ మరొక క్షణం కూడా నిలవకుండా వెళ్ళిపోయింది. ★


బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర
75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో
ఉచిత వైద్య సలహాకు ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు ఈ కూపనును పూర్తిచేసి మీ జాబుతో పంపండి.
పేరు
విలాసము
PIN


కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14
పంపిణీ: సీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్